పంచాయతీల్లో ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాల ఖాళీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈ నెల6న నోటిఫికేషన్ జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ సంబంధించి ప్రతిపాదిత ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ , ఓట్ల లెక్కింపు కోసం జిల్లాలో పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటిస్తామన్నారు. ఈ నెల 19న పోలింగ్ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు ఈ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా 19న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, పంచాయతీల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సెలవు ప్రకటించినట్టు చెప్పారు. పోలింగ్ ముందు రోజు కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉందన్నారు.

జగన్‌ది చేతగాని ప్రభుత్వం

టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్రంలో ప్రజలెవ్వరూ సంతోషంగా లేదని, జగన్‌ది చేతగాని ప్రభుత్వమని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలంలో ఆయన పర్యటించారు. తొలుత ఏడిదలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండపేట కలువపువ్వు సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం జగన్మోహన్ రెడ్డి అతని తండ్రి చావును అడ్డం పెట్టుకుని అధికారంలోకొచ్చారన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రజల జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు తీసుకురాలేదన్నారు. వ్యవసాయాన్ని ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రైతులకు వరమైన ప్రాజెక్టును ఈ పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. నాలుగేళ్లలో సాగునీటి కాలువలకు పూడిక తీసింది లేదన్నారు. పొలాలకు నీరు అందించలేని స్థితిలో వైసిపి పాలన ఉందన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉండగా కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు. ఆక్వా సాగు వెంటిలేషన్‌పై ఉందని తెలిపారు. రంధ్రాలున్న సంచులతో ధాన్యాన్ని ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతులు రూ.లక్షలు వెచ్చించాల్సి వస్తుందన్నారు. మూడు రాజధానుల పేర రాష్ట్రాన్ని పూర్తిగా ముంచేశారన్నారు. కొబ్బరి రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమల కల్పనకు ఎలాంటి చర్యలను ఈ సర్కారు తీసుకోలేదన్నారు. గంజాయి సాగులో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఘనత వైసిపి సర్కారుదేనన్నారు. యూనిట్ రూ.2కె విద్యుత్ ఇస్తామని గద్దెనెక్కిన వైసిపి నేడు జోన్ పరిధిలో తప్ప మిగిలిన చోట్ల యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తుందన్నారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని, మరో 6 నెలల్లో ఈ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలుస్తుందన్నారు.

తాము అధికారంలోకి వస్తే రైతులను రాజును చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. అన్ని మండలాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మద్యం రేట్లు విపరీతంగా పెంచేశారన్నారు. దేశంలో ఒక వ్యక్తిపై రూ.74 వేల అప్పు ఉంటే రాష్ట్రంలో మాత్రం ప్రతి రైతు నెత్తిమీద రూ.2.40 లక్షల అప్పు ఉందన్నారు. టిడ్కో ఇళ్లకు రంగులు వేయడంలో వున్న శ్రద్ధ వాటిని పేదలకు అందించడంలో లేదన్నారు. జగన్ దోచుకున్న డబ్బంతా తాడేపల్లి కొంపకు పోతుందన్నారు. రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2 వేలు చేసిన ఘనత టిడిపిదన్నారు. ప్రస్తుతం రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉందని, అనేకమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కపిలేశ్వరపురం మండలం తాతపూడిలో ఇసుక మాఫియా కోరలు చాస్తుందన్నారు. ఇసుకను నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈ అనుచరులతో కలిసి దోచుకుంటున్నారన్నారు. మండలంలోని కేశవరం, ద్వారపూడిలో గ్రావెల్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు. నిబంధనలు అతిక్రమించి తాతపూడి ర్యాంపులో ఇసుక తవ్వకాలు నిర్వహించినందుకు రూ.10 కోట్లు జరిమానా విధించిందన్నారు. తాను అధికారంలోకొచ్చిన వెంటనే పోలీసుల సమస్యలు పరిష్కారిస్తానన్నారు. కొంతమంది పోలీసులు సింహకుణనిసులుగా మారి తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. అధికారంలోకొస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమన్నారు. వీలునబట్టి తగ్గిస్తానని తెలిపారు. టిడ్కో ఇళ్లకు రంగులు వేయడంలో వున్న శ్రద్ధ వాటిని పేదలకు అందించడంలో లేదన్నారు. జగన్ దోచుకున్న డబ్బంతా తాడేపల్లి కొంపకు పోతుందన్నారు. జిల్లాలో కోడికత్తి కేసు, దళితుడిని చంపిన ఎంఎల్సి ఉన్నారని, ఇక్కడి ఇన్‌ఛార్జ్ వున్న గ్రేట్ నాయకుడు కాజాలూరు మండలం పల్లిపాలెంలో అక్రమంగా 35 ఎకరాలు కుటుంబ సభ్యుల పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపారు. వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ళ, మాధూర్ తదితరులు పాల్గొన్నారు.

మండపేట మండలం ఏడిదలో రచ్చబండలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబు

మండపేట సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

సచివాలయం, ఆర్‌బికె భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వడ్లమూరులో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన బుధవారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రారంభించారు. జెడ్‌పి నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ హాలు, రూ.10 లక్షలతో నిర్మించనున్న రజక కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్సీ తోట శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ చుండ్రు మంగయమ్మ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆయన పార్టీ నాయకులతో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఎంఎల్‌సి తోట బాబా సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్‌పిటిసి పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి చుండ్రు చిట్టిబాబు, ఎంపిటిసిలు పలివెల మధు, పెండ్యాల శిరీష, ఎంపిడిఒ, ఎం.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట

విద్యార్థులతో డిఇఒ కమలకుమారి తదితరులు

శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో వికాసం

ప్రజాశక్తి-రాజోలు

శాస్త్ర సాంకేతిక అభివద్ధితోనే మానవ వికాసం సాధ్యమని డిఇఒ ఎం.కమల కుమారి అన్నారు. రాజోలులోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎపి శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హిరోషిమా నాగసాకి డే బహుమతి ప్రదానోత్సవ సభలో డిఇఒ మాట్లాడారు. విద్యార్థులు సమకాలీన శాస్త్ర సాంకేతిక అభివద్ధి అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలన్నారు. ప్రపంచ శాంతి కోరుకోవాలని, శాస్త్రీయ దక్పథం అలవర్చుకోవాలని, మూడ నమ్మకాలను విడనాడాలని పిలుపు ఇచ్చారు. జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ సమ్మిళితం కావాలని, అప్పుడు మాత్రమే అభివద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. వైజ్ఞానిక పరమైన అంశాలు వైజ్ఞానిక పరమైన ఆలోచనలు అభివద్ధివైపు ప్రజానికాన్ని తీసుకువెళ్తాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, డిబేట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నల్లి మనోహర్, ఎంఇఒ-2 ప్రసాద్, హెచ్ఎం సుహాసిని, సైన్స్ ఉపాధ్యాయిని కెఎస్ఆర్.పద్మావతి, సజాత, లక్ష్మణ్, కౌశల్ సమన్వయకర్త బెహరా మూర్తి, విద్యార్థి విజ్ఞాన్ మందన్, సమన్వయకర్త పివిఎల్.శ్రీరామ్, బ్రహ్మానందం పాల్గొన్నారు.

అమలాపురం లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి-అమలాపురం

రాజమహేంద్రవరంలో బుధవారం నిర్వహించిన హోటల్ లయన్స్ అవార్డుల్లో అమలాపురం లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు వచ్చాయి. మాటూరి మంగతాయారు అభినందన సభలో 2022-23 ఫైనాన్షియల్ ఇయర్‌లో చేసిన కార్యక్రమాలకుగాను ఈ అవార్డులు అందించడం జరిగింది. జంపన సుమన్ వర్మ, బివి హనుమంతరావు, బూరగాయల శివరామకృష్ణ, గుర్రం రామకృష్ణ, యర్రమిల్లి విశ్వేశ్వర రావు, కె.మల్లేశ్వరరావు అవార్డులు అందుకున్నారు.

అవార్డు అందుకున్న సభ్యులు

'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మండపేట

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 24న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కష్ణవేణి పిలుపు ఇచ్చారు. బుధవారం తెల్లవారుజామున మండపేట మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోరాటాలతోనే డిమాండ్ల సాధన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామారపు నరేంద్ర కుమార్, కొండ, విజయ్, లావరాజు, రాజు, చిన్న, హేమలత, లక్ష్మి కార్మికుల పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కార్మికులు

జిఒలు అమలు చేయాలని వినతి

కాట్రేనికోన : ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 36, 90లను వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు జిల్లా సహకార ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు.క్యాంపు కార్యాలయంలో సహకార ఉద్యోగులు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. తమ సమస్యల పరిష్కారం కొరకు దశలవారీగా ఉద్యమాలు చేపట్టగా ఉన్నతాధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు.

దాతల సేవల అభినందనీయం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఇసుకపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివద్ధికి సహకరిస్తున్న దాతలు సేవలు ప్రశంసనీయమని ఎ.లక్ష్మీవరప్రసాద్ అభినందించారు. సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబూరావు డ్రమ్స్, విద్యార్థుల ప్రోత్సాహక బహుమతుల నిమిత్తం రూ.10 వేలు, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు హెచ్ఎం రివాల్వింగ్ కుర్చీ, 25 మందికి స్పోర్ట్స్ డ్రస్‌ల నిమిత్తం రూ.30 వేలు, సుంకర అచ్యుత రామయ్య (ఏసు) ఉపాధ్యాయులు కుర్చీలు కొనుగోలుకు రూ.10 వేల విరాళాలు అందజేసినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాకార భీమరాజు, ఎంపిటిసి ముత్తాబత్తుల ప్రశాంత్, ఉప సర్పంచ్ బండారు దుర్గాదేవి, ఎంఎంసి డైరెక్టర్ కోట విజయరాజు, పిఎసిఎస్ చైర్మన్ బొంతు శ్రీనివాస్, పళ్ల శ్రీను, కె.నాగేశ్వరరావు, కె.సతీష్, వై.సాయిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొని దాతలను అభినందించారు.



దాతలు సమకూర్చిన కుర్చీలు

కార్టూన్ 'నిజం'



85 శాతం ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధి 24 సచివాలయాల్లో జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ విధానం 85 శాతం పూర్తయిందని తహశీల్దారు ఐపి.శెట్టి అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని చెముడులంక శివారు గాంధీనగరంలో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారం అధికారులు నిర్వహించారు. దీనిపై తహశీల్దారు శెట్టి వివరాలు తెలిపారు. గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు నెల రోజులు పాటు వార్డులు వారీగా ప్రక్రియ జరుగుతోందన్నారు. ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ, విఆర్ఎ శ్రీను, నాయకులు పామర్తి పేర్రాజు, నాగిరెడ్డి శ్రీను, ఓటర్లు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి -ఐ పోలవరం

మురమళ్ళ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వీరేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్ట్‌కి బుధవారం హైదరాబాద్‌కు చెందిన గరిమెళ్ల వెంకటాచలం దంపతులు రూ.లక్ష దేవస్థానం చైర్మన్ పెన్మెత్స వాసురాజు, కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మి నారాయణకు అందజేశారు. దాతకు స్వామి చిత్రపటం అందించి అభినందించారు.

మోడరన్ విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మోడరన్ జూనియర్ కాలేజీ ఇంటర్మీడియట్ బైసిపి విద్యార్థి కోటిపల్లి జయంత్ సూర్య నీట్ పరీక్షలో 565 మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించాడు. శీకాకుళం జిఎంసిఎస్‌లో అతడికి సీటు వచ్చినట్టు మోడరన్ అధినేత జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ మోడరన్ జూనియర్ కాలేజీ నీట్ ఆబ్జెక్టివ్ ప్రోగ్రామ్, లెక్చరర్స్ ప్రోత్సాహం, మేనేజ్‌మెంట్ సహకారం, తల్లిదండ్రుల ఆశీస్సులతో ఈ ర్యాంకు సాధించగలిగానన్నారు. జయంత్‌ను ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పి.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్ అభినందించారు.

బి.దొడ్డవరంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మామిడికుదురు

బి.దొడ్డవరంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సేవక్ సంఘం ఆధ్వర్యంలో 23 మంది దాతలు రక్తదానం చేశారు. అమలాపురం ఏరియా హాస్పిటల్ వైద్య నిపుణులు రక్తాన్ని సేకరించారు. రక్తదాన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంపిటిసి వాసంశెట్టి వెంకటరమణ, పోబోలు శ్రీరామ ఫణి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ పెండింగ్ ఉన్న కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లేకుంటే 18వ తేదీన విద్యుత్ శాఖ సిబ్బంది తనిఖీలు నిర్వహించి ఏ విధమైన బకాయిలు ఉన్నను వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అమలాపురం డిఇ ఎం.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

పలువురికి బాలకృష్ణ పరామర్శ

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఇటీవల మరణించిన పలువురు కుటుంబ సభ్యులను బుధవారం పితాని బాలకృష్ణ పరామర్శించారు. మండల పరిధిలోని చెయ్యేరు గ్రామానికి చెందిన బసవా రత్నంకాపు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను, చెయ్యేరు జల్లగుంట గ్రామానికి చెందిన సూదా రాముడు కాపు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను, చెయ్యేరు కాలవ గట్టుకు చెందిన పోలిశెట్టి సత్యవేణి కుటుంబ సభ్యులను, నవుండ్రు చందర్రావు, నవుండ్రు మణి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కాయల బలరామనాయుడు, గిడ్డి రత్నశ్రీ, బీమాల సూరినాయుడు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక శ్రీ శారదా మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ గ్రంథి శ్రీనివాస్ బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తికి, మానసిక ఉల్లాసానికి ఆటలు పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

బాలింతలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం అంగన్‌వాడీ కేంద్రం, మాచవరం-2 మెట్లకాలనీలో 227 అంగన్‌వాడీ కేంద్రాలలో అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో బుధవారం బాలింతలకు హెచ్‌బి టెస్ట్‌లు నిర్వహించి టిటి డోస్ ఇచ్చినట్టు పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు తెలిపారు. ఇమ్యూనేషన్ కార్యక్రమంలో భాగంగా 5 ఏళ్ల లోపు పిల్లలకు బిసిజి, ఒపివి వ్యాక్సిన్ ఇచ్చినట్టు చెప్పారు.

పురస్కారాల గ్రహీతలకు పలువురి అభినందన

విధుల్లో ఉత్తమ సేవలందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవాల్లో పురస్కారాలు అందుకున్న అధికారులు, సిబ్బందిని పలువురు అభినందించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాట్రేనికోన జగనన్న సురక్ష పథకంలో అత్యధికంగా ధ్రువపత్రాలను మంజూరు చేసిన ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఆయనను ఎడుంపిపిపాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. **ఆత్రేయపురం** మండలంలోని రాజవరం మెయిన్ పాఠశాల శానిటేషన్ వర్కర్ బోనగిరి పెద్దింట్లమ్మ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్మత్స వెంకట్రాజు తదితరులు అభినందిచారు. **ఐ.పోలవరం** తహశీల్దారు ఝాన్సీ లక్ష్మి కుమారి, ఎంపిడిఒ రాంబాబును ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ఎంపిపి మోర్త రాణి, మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, రెవెన్యూ సిబ్బంది అభినందించారు. **ఉప్పలగుప్తం** తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరికి జిల్లా ఉత్తమ పురస్కారం లభించింది. ఆమెను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు.



అవార్డు అందుకున్న కాట్రేనికోన ఎంపిడిఒ

'శ్రీనివాస'లో స్ఫూర్తిదాయక ప్రసంగం

ప్రజాశక్తి-కాట్రేనికోన

శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో సాటిలైట్ కమ్యూనికేషన్ ఇన్ బ్రాడ్‌కాస్టింగ్ అంశంపై రిటైర్డ్ టెక్నికల్ డైరెక్టర్ బి.విజయ్ కుమార్ స్ఫూర్తిదాయక ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతలో వస్తున్న వినూత్న మార్పులకు అనుగుణంగా సాఫ్ట్వేర్ రంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయని తదనుగుణంగా సాంకేతిక తను అందిపుచ్చుకోవాలని సూచించారు. సాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా అభివద్ధి చెందిన విధానం, తద్వారా సాఫ్ట్వేర్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా స్ఫూర్తిదాయకంగా ఉత్తేజభరిత ప్రసంగం ద్వారా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తప్పనిసరిగా సాటిలైట్ కమ్యూనికేషన్లో మూలాంశాన్ని ఆకళింపుచేసుకోవడం ద్వారా సంబంధిత సబ్జెక్టుల యందు పట్టు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డివిఎస్.వర్మ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్‌విఎస్. పరమేశ్వర రావు, కళాశాల పాలక వర్గ సభ్యుడు రమేష్ రాజు, సందీప్, కళాశాల ఐక్యుఎసి విభాగ అధిపతి డాక్టర్ బి.రత్నరాజు, ఇసిఇ విభాగ అధిపతి డాక్టర్ శరవణ కుమార్ పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో వ్రతాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 8న నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు సుమారు 5000 మంది పాల్గొంటారని తెలిపారు. వారికి అవసరమైన పూజా సామాగ్రి దేవస్థానం అందజేస్తుందని వివరించారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు అందరూ హాజరవ్వాలని ఆయన కోరారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల అందజేత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాతలు, ఉపాధ్యాయులు అందించిన పెన్నులు, పుస్తకాలను పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 15వ వార్డు కౌన్సిలర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాపిరాజు, వాసవి క్లబ్ బొడా వీర్రాజు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మండపేట

పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంతమైన వాతావరణమని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. బుధవారం స్థానిక 28వ వార్డులోని ఎస్-ఎస్‌వివి హైస్కూల్లో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ మొండి భవాని మురళితో కలిసి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలన్నారు. సమస్త కోటి జీవరాశులు కూడా భూమిపై ఆధారపడి జీవిస్తున్నాయని అటువంటి జీవనాధారమైన భూమిని రక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా విడనాడాలన్నారు. ప్లాస్టిక్ వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, మేనేజర్ టి.కనకరాజు, ఎఇలు సత్యనారాయణ, డి.పవన్, ఉపాధ్యాయులు గంటా లత, కె.గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఐ పోలవరం

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఐ.పోలవరం ఎస్‌సి బాలికల హాస్టల్‌లో పదో తరగతి ప్రథమ స్థానంలో విజయం సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు బుధవారం ఆర్థిక సాయం అందించారు. పరమట సుబ్బలక్ష్మి ట్రస్టు పేరు మీద మాలమహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను ఒక్కొక్క విద్యార్థికి రూ.2 వేల చొప్పున ఎంపిపి మోర్త రాణి, మిరియం జ్యోతి నగదు అందజేశారు. మెండి కమల, రేవు యజ్ఞశ్రీ, గుత్తాల ప్రసాద్, హాస్టల్ వార్డెన్ సీత, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎస్‌వి కళాశాలలో వనమహోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బుధవారం కళాశాల గ్రౌండ్, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం మండలంలోని పలు ప్రాంతాల్లో వన మహోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్నీ కాపాడాలని అన్నారు. ఃప్రిన్సిపల్ కె.మనోహర్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్ నరసింహ రావు పాల్గొన్నారు.

పుస్తకాల మోత

- ప్రయివేటు స్కూల్స్‌లో కానరాని 'నో బ్యాగ్ డే'
- చిన్నారులపై బరువు భారం
- అనారోగ్య సమస్యలతో సతమతం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పిల్లల వయసు, వారి చదువుకునే తరగతులకు ఏమాత్రం సంబంధం లేకుండా పుస్తకాల బ్యాగులు అధిక బరువు ఉంటున్నాయని, ప్రయివేటు యాజమాన్యాలు అవసరానికి మించి పుస్తకాలను కొనుగోలు చేయిస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వారు చెప్పిందే చేయాల్సి వస్తుందని, అధిక బరువు మోయలేక తమ పిల్లలు అనారోగ్యాలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో సుమారు 550 ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. 1.10 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. పలు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు 12 నుంచి 25 కిలోల కంటే ఎక్కువ బరువున్న పుస్తకాల బ్యాగులను మోసుకుంటూ స్కూళ్లకు వెళుతున్నారు. నిబంధనల ప్రకారం 1 తరగతి విద్యార్థి 750 గ్రాములు, 2వ తరగతి 2 కేజీలు, 3,4 తరగతుల పిల్లలు 3 కేజీలు, 5వ తరగతి 4 కేజీలు, 6 తరగతి 6 కేజీలు, 7వ తరగతి 8 కేజీలు, 8వ తరగతి 10 కేజీలు, 9,10 తరగతుల పిల్లలు 12 కేజీలు మాత్రమే బరువు మోయాల్సి ఉంది.

నో బ్యాగ్ డే అమలుకు మంగళం

పలు ప్రయివేటు యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా రెట్టింపు బరువు మోయిస్తున్నారు. స్కూలు బ్యాగుల బరువును తగ్గించాలని భావించిన ప్రభుత్వం గతంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలకు పలు మార్గదర్శకాలు జారీ చేసినా అవేమి పట్టకుండా వ్యవహరిస్తున్నాయి. వారంలో ఒక రోజైనా చిన్నారులకు పుస్తకాలు మోసే బరువును తగ్గించాలని ప్రభుత్వం నో స్కూల్ బ్యాగ్ డేను తీసుకొచ్చి అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వాటిని తుంగలో తొక్కుతూ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతి నెలా మొదటి, మూడో శనివారాల్లో స్కూల్‌కు చిన్నారులు బ్యాగ్ లేకుండా వెళ్ళాలని నిర్ణయించి అన్ని విద్యాసంస్థలకు చెప్పినా పెడచెవిన పెడుతున్నారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు ఆనంద పాఠాలు బోధించేలా ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. ఉదయం నాలుగు తరగతుల్లో నీతి కథల బోధన, చిత్రలేఖనం, నైతిక విలువలు, సేవా కార్యక్రమాలను విద్యార్థులకు వివరించాలి. క్రీడలు,యోగాసనాలపై శిక్షణ, కథలు చదవడం, చెప్పడం, అనుభవాలు పంచుకోవడం, పొడుపు కథలు, పజిల్స్,సరదాగా ఆటలు ఆడించాలి. పాఠశాలల్లో సాగు చేస్తున్న బడితోటలో పాదులు వేయడం,కలుపు తీయడం,పందిరి,ఎరువులు వేయడం వంటి వాటిని అలవాటు చేయాలి. గ్రంథాలయాల్లో పుస్తకాలను చదవడం, వాటిపై చర్చించే అంశాలు నేర్పించాలి.ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్, వ్యవసాయదారులు, తదితర పెద్దలను పిలిచి పిల్లలతో మాట్లాడించాలి.అయితే పలు యాజమాన్యాలు ఈ కార్యక్రమాన్ని గాలికొదిలేసాయి.ప్రభుత్వ ఆదేశాలను అమలయ్యేలా చూడాల్సిన విద్యాశాఖ అధికారులు దీనిపై పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

అనారోగ్యాలతో సతమతం

శక్తికి మించి బరువుతో పాఠశాలలకు వెళుతున్న పలువురు పుస్తకాల బ్యాగులను మోయలేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడుం నొప్పితో సహా నరాల బలహీనతకు వయస్సుకు మించి పుస్తకాలు మోయడం ఒక కారణమని వైద్యులు తెలిపారు. దీని వల్ల ఒత్తిడి పెరిగి చదువుపై శ్రద్ధ తగ్గుతుందని, తెలిపారు.

వెన్నెముక సమస్యలు వస్తాయి

ఎదిగే వయసులో చిన్న పిల్లలు అధిక బరువు మోయకూడదు. శక్తికి మించి బరువు మోస్తే వెన్నెముక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఎదుగుదలలో కూడా సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అవసరమైతే తప్ప పుస్తకాల బరువును తగ్గించడం మంచిది.

- డాక్టర్ బి.విజయ్‌శేఖర్, చంటి పిల్లల వైద్య నిపుణులు, పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి

నింబంధలను పాటించేలా చూడాలి

ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు నో స్కూల్ బ్యాగ్ డేను సక్రమంగా అమలు చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. పలు యాజమాన్యాలు విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్నాయి.

- ఎం.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి

నో స్కూల్ బ్యాగ్ డే అమలు తప్పనిసరి

నో స్కూల్ బ్యాగ్ డేను అమలు చేయాల్సిందే

అన్ని పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నో స్కూల్ బ్యాగ్ డేను కచ్చితంగా అమలు చేసి తీరాలి. నిబంధనలను అతిక్రమించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటాం. ఎటువంటి ఫిర్యాదులు అందిన ఉపేక్షించేది లేదు.

- జి.నాగమణి, ఆర్జేడీ, పాఠశాల విద్యాశాఖ

200 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెంలో శ్రీరామకృష్ణ ధ్యాన మందిరం, శ్రీశారద బాల వికాస కేంద్రం, శ్రీ వివేకానంద ట్యుటోరి యల్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 200 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత సాంస్కృతిక వైభవంపై జిల్లా బౌద్ధిక్ ప్రముక్ రవిశంకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కె.సుబ్బారావు, కార్యదర్శి జె.వెంకటరావు, కోశాధికారి ఎన్.వెంకటరమణ, సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లరేవు లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు లయన్స్ క్లబ్‌ను పలు అవార్డులు వరించాయి. జిల్లాలో 60 లయన్స్ క్లబ్బులు ఉండగా 2022 - 23 సంవత్సరానికి జిల్లా గవర్నర్ మోటూరి మంగతాయారు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా గవర్నర్ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో తాళ్లరేవు లయన్స్ క్లబ్‌కు 20 అవార్డులు వచ్చాయని క్లబ్ అధ్యక్షులు చోడే శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక లయన్స్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిలో ఫీడ్ ది హంగర్(అన్నార్తులకు ఆహారం) సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ కార్యక్రమం, లయన్ చిట్టూరి కృష్ణ ఆర్య జనని ట్రస్ట్ సేవలకు జిల్లాలో ప్రథమ అవార్డు వచ్చిందన్నారు. ట్రీ ప్లాంటేషన్, డయాబెటిక్ క్యాంపుల నిర్వహణ, రక్తదాన శిబిరాలు, పర్మినెంట్ ప్రాజెక్టులు, ఎల్‌సిఎఫ్ కాంట్రిబ్యూషన్ విభాగాల్లో పలు బహుమతులు అందుకున్నామన్నారు. లయన్స్ క్లబ్ 2022 -23 అధ్యక్షునిగా ఉత్తమ సేవలు అందించినందుకు బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక అవార్డు, జిల్లా ప్రస్తుత గవర్నర్ వేలూరి సూర్యనారాయణకు ప్రత్యేక అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సామా భగవాన్, పి.రాయపరాజు, ధూళిపూడి వెంకటరమణ, నున్న దత్తు, కట్ట ఆదినారాయణ, నామన నరసింహామూర్తి, ఇందుకూరి సుబ్బరాజు, కృష్ణ, సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

ఘనంగా డెజూర్ ట్రాన్స్‌ఫర్ డే

ప్రజాశక్తి - యానాం

డెజూర్ ట్రాన్స్‌ఫర్‌డేను బుధవారం యానాంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు. ఫ్రెంచ్ పాలిత పుదుచ్చేరి భారత దేశంలో చట్టబద్ధంగా విలీనమైన రోజును డెజూర్ ట్రాన్స్‌ఫర్ డేగా నిర్వహించడం ఆనవాయితీ. యానాం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్కులోని స్వాతంత్ర్య సమరయోధుల స్తూపానికి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రామకృష్ణ, తాతాజీ, ఆదినారాయణ, రాంబాబు, దుర్గారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ రమణమూర్తికి సిఎం మెడల్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చే సిఎం మెడల్‌కు యానాం పోలీస్ శాఖ స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐగా పని చేస్తున్న కవల రమణమూర్తి (నానాజీ) ఎంపికయ్యారు. ఈ మేరకు పుదుచ్చేరి సిఎం రంగసామి చేతుల మీదుగా పోలీస్ మెడల్‌ను స్వీకరించారు. పుదుచ్చేరి పోలీస్ శాఖలో 34 ఏళ్లుగా అంకితభావం విధులు నిర్వహించినందుకు రమణమూర్తికి ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా రమణమూర్తిని పలువురు అభినందించారు.

ఘనంగా కామిశెట్టి జయంతి

ప్రజాశక్తి - యానాం

మాజీ మేయర్ కామిశెట్టి వేణుగోపాలరావునాయుడు జయంతిని స్థానిక సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫెర్రిరోడ్డులోని ఆయన విగ్రహానికి యానాం పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ అరుల్‌ప్రగాశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రఘునాయగం, సిఐ షణ్ముగం, ఎస్ఐ శేరు నూకరాజు, రామకృష్ణ, కెఎల్‌వి.ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

జవాన్‌ను సత్కరిస్తున్న హెచ్‌ఎం తదితరులు

బిఎస్ఎఫ్ సైనికుడు రవిబాబుకు సత్కారం

ప్రజాశక్తి - యానాం

భారత సైన్యంలో పనిచేసి ఇటీవల వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని యానాం వచ్చిన దరియాలతిప్పకు చెందిన కూరాటి రవిబాబును పలువురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దరియాలతిప్పలో డాక్టర్ కెఆర్.నారాయణన్ ప్రభుత్వ పాఠశాల, గిరియంపేట పెరున్ తలైవార్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవిబాబును సత్కరించారు. అదేవిధంగా మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రవిబాబుకు పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ, ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, ఆర్ఎఒ మునిస్వామి అభినందించి, జ్ఞాపికను అందజేశారు.

అతివేగం ప్రమాదకరం : సిఐ దుర్గాప్రసాద్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ట్రోఫీని అందజేస్తున్న సిఐ దుర్గాప్రసాద్ తదితరులు

అతివేగం చాలా ప్రమాదకరమని ఇటీవల కాలంలో జరుగుతున్న బైక్ ప్రమాదాల్లో ఎక్కువ మంది యువత గాయపడటం, మృతి చెందడానికి ఇదే కారణమని సామర్లకోట సిఐ దుర్గాప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సామర్లకోట జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో విఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం మెమోరియల్ ఒక్క రోజు క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు మంగళవారం రాత్రి బహుమతి ప్రదానం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సిఐ దుర్గాప్రసాద్, పాగా సీతారామయ్య ట్రస్ట్ అధినేత పాగా సురేష్ కుమార్ హాజరయ్యారు. విజేతగా నిలిచిన చిరుత లెవెన్స్ జట్టుకు రూ.5 వేలు నగదు బహుమతి, షీల్డ్, రన్నర్‌గా నిలిచిన ఆర్య లెవెన్స్ జట్టుకు రూ.3 వేల నగదు బహుమతి, షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. స్నేహభావం పెంపొందుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

గడ్డర్ తొలగిస్తే బస్సు నడుపుతాం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట-పిఠాపురం రోడ్డులో సామర్లకోటలో నూతనంగా నిర్మించిన వంతెన వద్ద రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన గడ్డర్‌ను తొలగించి, వంతెనకు ఇరువైపులా ఉన్న గోతులను పూడ్చితే సామర్లకోట - పిఠాపురం ఆర్‌టిసి బస్సును నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని డిపిటిఒ ఎం.శ్రీనివాసరావు చెప్పారు. సామర్లకోట - పిఠాపురం రోడ్డులో ఆర్టీసీ బస్సు నడపాలని సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. అడ్డంకులు తొలగించాలని ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులకు సూచించామన్నారు. దీనిపై కలెక్టర్‌ను కలుస్తామని తెలిపారు. సామర్లకోట - పిఠాపురం పట్టణాల మధ్య బస్సు సర్వీస్‌ను రోజులో రెండు సార్లు నడిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

ఉప ఎన్నికకు జనసేన ప్రచారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం మేజర్ పంచాయతీకి చెందిన 14వ వార్డుకు సంబంధించి ఈనెల 19న ఉప ఎన్నికకు జరుగనుంది. ఈ ఎన్నికలో బరిలో ఉన్న కాకాడ రవిశేఖర్‌కు మద్దతుగా జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి బుధవారం ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుక్కర్ గుర్తుపై ఓటు వేసి రవిశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జార్జిపేటలో ఎన్నికల ప్రచార జోరు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈనెల 19న జరగనున్న జార్జి పేట పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికకు సంబంధించి పంచాయతీలో ఎన్నికల ప్రచార జోరు ఊపందుకుంది. బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థుల్లో వైసిపి బలపరిచిన రెడ్డి భాగ్యలక్ష్మి, టిడిపి బలపరిచిన గుత్తుల సత్యవేణి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న కానూరి సూర్యావతి ప్రచారాన్ని ప్రారంభించడంతో జార్జిపేట సర్పంచ్ ఎన్నిక రసవత్తరంగా మారింది. స్వతంత్ర అభ్యర్థికి పడే ఓటింగ్ ఎవరికి కీడు చేస్తుందోనని మిగిలిన అభ్యర్థులు మదనపడుతున్నారు.

నళినిప్రియకు ప్రశంసా పత్రం అందజేత

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉప్పాడ లైబ్రరీ టీచర్ తెలగంశెట్టి నళినీప్రియకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం కలెక్టర్ కత్తికాశుక్లా అందించినట్లు బుధవారం తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కాకినాడలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సిదిరి అప్పలరాజు, కలెక్టర్ కృతికాశుక్లా, ఎంపీ వంగా గీత, ఎస్‌పి చేతుల మీదుగా ఈ వార్డును అందుకున్నానని తెలిపారు.

నిబద్ధతకు నిలువుటద్దం చంద్రనాయుడు

ప్రజాశక్తి - జగ్గంపేట

నిద్ధదతకు నిలువుటద్దం ప్రిన్సిపల్ చంద్రనాయుడు అని వైఎస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిగ్రీ కళాశాల అభివద్ధి కమిటీ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ అన్నారు. రూసా మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇ.చంద్రనాయుడు మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి సిదిరి అప్పలరాజు, కలెక్టర్ కృతికాశుక్లా చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని బుధవారం సత్కరించారు. జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి శ్రీను, వైఎస్ఆర్ సేవాదళ్ మండల కన్వీనర్ కిలపర్తి వీరబాబు, వైసిపి నాయకులు నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీనివాస్, కట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రనాయుడుని సత్కరిస్తున్న రఘురామ్ తదితరులు

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

16 వ నెంబర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. జగ్గంపేట ఎఎస్ఐ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన బత్తిన వీరరాఘవులు(66) ఈ నెల 14న సొంత పనుల నిమిత్తం నడుచుకుని రామవరం వెళ్లాడు. అనంతరం తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ సమయంలో అతన్ని హైవేపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. గాయాలైన వీరరాఘవులును కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున మతి చెందాడు. అతని అల్లుడు కోసనం వీర వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

10 లీటర్ల సారతో మహిళ అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

బ్యాగ్‌లో 10 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న మహిళను పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని రమణయ్యపేట వద్ద బస్ కోసం ఉన్న మహిళను ఏలేశ్వరం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ జి.సతీష్ తెలిపిన వివరాల మేరకు ఏలేశ్వరం మండలం రమణయ్యపేట శివారు బుధవారం ఉదయం బస్ కోసం పెంకే కష్ణకుమారి అనే మహిళ వేచి ఉంది. అనుమానంతో ఆమె బ్యాగును తనిఖీ చేయగా అందులో 10 లీటర్ల సారా ఉందన్నారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. నిందితురాలని కోర్టుకు తరలిస్తున్నామన్నారు.

యువకుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ఎస్. యానాంలో మంగళవారం సముద్ర స్నానానికి దిగి గల్లంతైన యువకుని మృతదేహం బుధవారం లభ్యమైందని ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్.కొత్తపల్లి పంచాయతీ రాఘవులు పేటకు చెందిన కొప్పాడి సతీష్(20) మంగళవారం స్నేహితులతో కలిసి ఎస్.యానంలో బీచ్‌కు వెళ్లాడు. స్నానం చేస్తుండగా గల్లంతయ్యాడు. యువకుని మృతదేహం కాట్రేనికోన మండలం చిర్రయానం వద్ద సముద్ర తీరంలో లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఇరువురు మద్యం బాబులు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న కాకినాడకు చెందిన అమలదాసు ప్రసాద్, వాకలపూడికి చెందిన రాజేష్ కుమార్‌లను అరెస్టు చేసి బుధవారం కోర్టుకు తరలించామని సిఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యామూర్తి తీర్పు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఇరువురి నుంచి రూ.20వేలు అపరాధరుసం వసూలు చేశామన్నారు.

కారు బోల్తా ఘటనలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి గండేపల్లి

గండేపల్లి జాతి రహదారిపై బుధవారం కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. రాజమహేంద్రవరం నుంచి అన్నవరం వైపు వెళ్తున్న కారు ఆర్‌టిసి బస్సులను ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఆ సమయంలో కారులో డ్రైవర్‌తో సహా ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వారిలో నలుగురు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు కారులో ఇరుక్కుపోయిన వారిని బయటికి తీశారు. పోలీసులు ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేసి క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

పాత సామాన్ల చోరీ కి యత్నం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శివాలయం వీధిలో ఒక వృద్ధురాలు నివాసం ఉంటున్న ఇంటిలో ఆరుగురు మహిళలు బుధవారం ఉదయం పాత సామాన్లు చోరీ చేసేందుకు ప్రయత్నించారు. చుట్టుపక్కల వారు చూసి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో ఇద్దరు మహిళలు పట్టు పడగా మిగిలిన నలుగురు పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువురి మహిళలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. కిర్లంపూడిలోని మార్కెట్లో నివాసముంటున్న వీరు ఊరూరు తిరుగుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకుంటూ వాటిని అమ్ముతూ జీవనం సాగిస్తున్నట్టు భావిస్తున్నారు. వీరిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఆదిత్యలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల బేసిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విదేశీ భాషల విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జి.సువర్ణలక్ష్మి, ప్రొఫెసర్ కె.వెంకట్ రెడ్డి, విజ్ఞాన జ్యోతి కళాశాల నుంచి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆంగ్లభాషా బోధనలో సాంకేతికతను ఏకీకతం చేయడం, ఎడ్యుకేషన్‌లో టెక్నాలజీ తాజా పురోభివృద్ధిపై ఆంగ్లభాషా నిపుణులు అనుభవాలను వివరించారు. వివిధ కళాశాలల నుంచి ఆంగ్ల భాషా బోధన సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ జెఎం.కాంతితిలక్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ప్రొఫెసర్ టి.నీలిమ సహకారం అందించారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి- రౌతులపూడి

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పర్వత జానకి దేవి అన్నారు. రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పసగడుగుల నానాజీ, సత్తిబాబు తదితరులు ఉన్నారు.

In the Court of the II Addl. Senior Civil Judge, Rajahmundry
O.S. No. 753 of 2014

Between:
Lakshmi Suryavathi ...*Plaintiff*
AND
Maddireddi Gangaratnam (died)
Maddireddi Mutyalarao
and Others ...*Defendants*

NOTICE

To:
Maddireddi Devi,
D/o. late Sreenu,
C/o. Maddireddi Seetha,
D.No. 58-12-15,
Sanjeeva Nagar,
Rajamahendravaram.

Take notice that you are hereby summoned to appear before this Honourable court **on 24-8-2023 at 10.30 AM.** Therefore you have to appear before this Honourable court for defending the above case either in person or through your Advocate. Otherwise the above matter will be heard and determined in exparte.

Rajamahendravaram
Dt: 16-8-2023

P.GANESWARA RAO
Advocate for Plaintiff
Rajamahendravaram

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. No. 168/2022

Between:
1. శ్రీమతి అడబాల చక్రమ్మ
2. శ్రీమతి సమ్మితి వీరవెంకట సూర్యకుమారి
3. శ్రీమతి అడబాల వీరవెంకట వరలక్ష్మి
4. శ్రీమతి అడబాల వీరవెంకట రమణ -వాదులు

AND

To:
D-1: శ్రీమతి అడబాల సత్యనారాయణమ్మ @ సత్యవతి W/o. (లేటు) తమ్మారావు, C/o. అంగడి పాపారావు (ఇంటి యజమాని), 19వ డివిజన్, మహాలక్ష్మి నగర్, సత్యవేద కాలనీ, సంజయ్ నగర్, మేకల కమేలా, కాకినాడ అర్బన్, తూ॥గో॥జిల్లా.
D-2: అడబాల వీరబాబు, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-3: అడబాల మణి, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-4: అడబాల శివ, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-5: అడబాల సత్యవతి W/o. (లేటు) లక్ష్మణ్, శానిటోరియం ఎదురుగా, కొంతమూరు (V), రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా.
D-6: అడబాల లోవకుమారి, D/o. (లేటు) లక్ష్మణ్, -do-, -do-. -ప్రతివాదులు

వాదులు దావా షెడ్యూల్ దాఖలా ఆస్తిలో తమకు 1/3వ వంతు వాటా ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు దావాలో 1 నుండి 6 ప్రతివాదులైన మీకు దావా సమన్లు ముట్టి ఉండనందున సదరు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున పై నెంబరు దావాలో 1 నుండి 6 ప్రతివాదులైన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ **ది. 21-08-2023 ఉదయం 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

రాజమండ్రి **జి.వి.రమణమూర్తి**
16-08-23 న్యాయవాది, రాజమండ్రి

పేరు మార్పు

మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామానికి చెందిన షేక్ ఖాజా కరీం, తండ్రి: షేక్ హుస్సేన్ జానీ తెలియజేయునది ఏమనగా ఇంతవరకు నేను ఖాజా కరీం, తండ్రి: షేక్ హుస్సేన్ జానీ గా పిలవబడగా ఇకపై నా పేరును షేక్ ఖాజా కరీం గా మార్పు చేయడమైనది. కావున యావన్మంది ఈ మార్పును గమనించవలసిందిగా కోరుచున్నాను.

షేక్ ఖాజా కరీం
తండ్రి: షేక్ హుస్సేన్ జానీ
డో.నెం. 1-159, మెయిన్ రోడ్,
మామిడికుదురు, మామిడికుదురు మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 80195 03992

పాస్‌పోర్టు మిస్సింగ్

తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, త్యాజంపూడి గ్రామం కాపురస్తులైన తోడిగంజి అర్జమ్మ, భర్త: వెంకటేశు అను నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **X0829726 (E.C)** గల నా ఒరిజినల్ పాస్‌పోర్టు ది.03-07-2023న త్యాజంపూడి నుండి యర్నగూడెం ఆటోలో వెళ్లుచుండగా జిరాక్సు తీసుకోదానిని దిగి చూడగా నా ఒరిజినల్ **(E.C) X0829726** పాస్‌పోర్టు పడిపోయినది. దొరకిని వారు ఈ క్రింది నెంబరుకి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

తోడిగంజి అర్జమ్మ
భర్త: వెంకటేశు, త్యాజంపూడి,
దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
సెల్: 81795 38823

పత్రికా ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి వాస్తవ్యులు **అమరాది పాపారావు గారి కుమారుడు అమరాది మణికంఠ స్వామి** గారు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా..,

మా క్లయింటు ది.22-02-2023వ తేదీన ఈ దిగువ షెడ్యూలు ఆస్థి అమరాది పాపారావు వగైరాలవలన శెటిల్‌మెంటు దస్తావేజు ద్వారా పొందియున్నారు. సదరు పాపారావు గారు వగైరాలు ది.14-09-2006వ తేదీన ముత్య వీరలక్ష్మి గారు ద్వారా క్రయం పొందియున్నారు. సదరు ముత్య వీరలక్ష్మి గార్కి వారి మేనత్త ముత్య సుబ్బమ్మ అనే సుబ్బయ్యమ్మ గారు ది.12-10-1944 తేదీన రిజిష్టరు వీలునామా రిత్యా సదరు ఆస్థి చెంద చేసియున్నారు. సదరు ముత్య సుబ్బమ్మ గారు యొక్క డెత్ సర్టిఫికెట్ అందుబాటులో లేదు. కావున సదరు ఆస్థి పై గాని సదరు వీలునామాపై గాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న వెంటనే తెలుపవలెను.

షెడ్యూలు

పూర్వం తూ॥గో॥ జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్ డివిజన్, యు.కొత్తపల్లి, ఎస్.నెం. 2, డో.నెం. 1-80, అసెస్‌మెంటు నెం.80 గల మోడ్రన్ టెర్రస్ పెంకుటి మేడ ప్రస్తుతం ఖాళీ స్థలం 194-03 చ॥గ॥ లేక 162.23 చ॥మీ॥కు హద్దులు:
తూర్పు: 64-00 అ॥లు బొడ్డు సూర్య నారాయణ గారి ఇల్లు. ***దక్షిణం:*** 27-06 అ॥లు 12 అడుగుల వెడల్పు గల ఉమ్మడి మార్గం. ***పడమర:*** 63-0 అ॥లు అమరాది సంతోష్ గారి స్థలం. ***ఉత్తరం:*** 27-06 అ॥లు మోకా రాజు గారి ఇల్లు మిగతా మా స్థలం.

పి.ఎం.జయరావు
అడ్వకేట్, పెద్దాపురం. సెల్: 98481 13611

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 8 / 2023

Between:
శ్రీ కాళ్ళకూరి నాగేశ్వరరావు వగైరా *-పిటీషనర్లు*
AND
శ్రీ తీగెల లక్ష్మీనారాయణ వగైరా *-రెస్పాండెంట్లు*

To:
రెస్పాండెంట్లు:
1) తీగెల లక్ష్మీనారాయణ, తండ్రి: లేటు నాగేశ్వరరావు, వయస్సు 44, మెడికల్ షాప్, డోర్ నెం. 5-50, దేవరపల్లి, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
2) తీగెల పవన్‌కుమార్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, వయస్సు 40, మెడికల్ షాప్, డోర్ నెం. 6-19, దేవరపల్లి, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
3) తీగెల హోరా సత్యలక్ష్మి సూర్య కళావతి, భర్త: పవన్‌కుమార్, వయస్సు 33, గృహిణి, డోర్ నెం. 6-19, దేవరపల్లి, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
4) The Official Receiver, West Godavari, District Court Complex, Eluru, Eluru District.

పై నెంబరు ఇంసాల్వెన్సీ పిటీషనులో 1 మరియు 2వ రెస్పాండెంట్లు నుండి పిటీషనర్స్‌కు రావలసిన ప్రోనోటు బాకీ నిమిత్తం పిటీషనర్లు 1 మరియు 2వ రెస్పాండెంట్లు పై కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S. No. 151/2023 దావాను మరియు O.S. No. 190/2023 దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా ప్రోనోట్లు బాకీ ఎగవేయు దురుద్దేశ్యముతో తనకు గల కొవ్వూరు SRO, దేవరపల్లి రెవిన్యూ గ్రామం తాలూకు రివిజన్ సర్వే నెం. 1304/1 రులో చ॥గ॥ 154 గల స్థలం, అందలి డోర్ నెం. 6-19 అసెస్మెంటు నెం. 804 ర్లు గల గ్రౌండ్ ఫ్లోర్లుతో వున్న చ॥అ॥ 1516 లు ప్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. బిల్డింగ్ స్థలమును మరియు తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, కొవ్వూరు SRO, దేవరపల్లి రెవిన్యూ గ్రామం తాలూకు రివిజన్ సర్వే నెం. 1304/1 రులో చ॥గ॥ 84లు స్థలము అందలి డోరు నెం. 6-18, అసెస్మెంటు నెం. 803 ర్లు గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లుతో ఉన్న చ॥అ॥ 782 లు ప్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. బిల్డింగ్ గల స్థలములు ది. 06-03-2023వ తేదీన దస్తావేజు నెం. 2056/2023 న లాలూచీగా సెటిల్మెంటు దస్తావేజును 2వ రెస్పాండెంట్ 3వ రెస్పాండెంటు పేరన వ్రాయించియున్నారు. కావున 3వ రెస్పాండెబట్ పేరున వ్రాయించి ఇచ్చిన స్థిరాస్తి సెటిల్మెంట్ దస్తావేజును రద్దుపరచి 1 మరియు 2వ రెస్పాండెంట్లును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయిచమని పై నెంబరు పిటీషనును దాఖలు చేసియున్నారు.

శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం ఈ నోటీసు ఇవ్వడమైనది. అందు విషయమై ఎవ్వరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది. 18-09-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది,

వాయిదా: 18-09-2023

ఎం.ఎస్.ఎస్.చక్రపాణి
పిటీషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
కొవ్వూరు
ది.14-08-2023 సెల్: 9347626845